క్లుప్తంగా

వైష్ణవి కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇటీవల అనుమానాస్పదంగా మృతి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని దగ్గుబాటి వైష్ణవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, వైష్ణవి మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఎస్.వెంకట్రావును వైష్ణవి తల్లిదండ్రులతో కలిసి వినతిపత్రం అందించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో వైష్ణవి తల్లిదండ్రులు దగ్గుబాటి వెంకన్న, భాగ్యమ్మ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలుగురి గోవిందు, టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి పరశురాములు, నాయకులు సూరయ్య, మామిడి సుందరయ్య ఉన్నారు.

డీఎస్పీని కలిసిన ఉద్యమకారులు



పుష్పగుచ్ఛం ఇస్తున్న ఉద్యమకారులు

భానుపురి : ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సూర్యాపేట డీఎస్పీ రవిని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, చందుపట్ల ఎంపీటీసీ కోడి బండ్లయ్య, తెలంగాణ ఉద్యమకారుడు బాషపంగు సునీల్, కొలికపంగు వాసు తదితరులు ఉన్నారు.

మార్చి 14 వరకు గడువు

తిరుమలగిరి : శాసన మండలి పట్టభద్రుల ఎన్నికల ఓటరు నమోదుకు మార్చి 14 వరకు గడువు పెంచినట్లు తిరుమలగిరి తహసీల్దార్ రమణారెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కొత్తగా దరఖాస్తులను మార్చి 14 వరకు తీసుకుంటామని, పట్టభద్రులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాఠశాలలో సామూహిక సూర్య నమస్కారం

సూర్యాపేటటౌన్ : రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం అంబేద్కర్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు సామూహిక సూర్య నమస్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఉదయశ్రీ, ఉపాధ్యాయుడు నాగవెల్లి ప్రభాకర్, కీసర, హరిత తదితరులు పాల్గొన్నారు.

హక్కులకు ఐక్యపోరాటాలు చేపడదాం

- నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపే దాకా కొట్లాడుదాం
- వామపక్ష పార్టీల నాయకుల పిలుపు
- కొనసాగిన ర్యాలీలు, నిరసనలు



దురాజ్‌పల్లి : సూర్యాపేటలో సమ్మె చేస్తున్న బీఆర్‌టీయూ నాయకులు



దురాజ్‌పల్లి : సూర్యాపేటలో నిరసన తెలుపుతున్న న్యూడెమోక్రసీ నాయకులు



అర్వపల్లిలో రాస్తారోకో..



తిరుమలగిరిలో..



సూర్యాపేటలో ప్రజాపంథా ఆధ్వర్యంలో..

దురాజ్‌పల్లి : కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ పిలుపులో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో వామపక్ష పార్టీలు, అనుబంధ సంఘాలతో పాటు బీఆర్‌ఎస్ కార్మికసంఘం ఆధ్వర్యంలో వేరువేరుగా నిరసనలు తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్, కారింగుల వెంకన్న, కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్ కుమార్ పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయం ధర్మభిక్షం భవన్ వద్ద అఖిల భారత రైతు సంఘం, ఏఐఎస్ఎఫ్, ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కంబాల శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, బూర వెంకటేశ్వర్లు, అనంతుల మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో..

చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నుంచి కొత్త బస్టాండ్ మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ కుమార్, గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, సామ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధారాదత్తం

కార్మిక కర్షక సంఘాల సమ్మె సందర్భంగా ఎస్‌కేఎస్, కార్మిక సంఘాల నాయకులు మల్లు నాగార్జున రెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్‌కు ధారాదత్తం చేసిందన్నారు.

సమ్మెకు ఉపాధ్యాయ సంఘాల మద్దతు

సూర్యాపేటటౌన్ : రైతు సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన సార్వత్రిక సమ్మెకు(గ్రామీణ బంద్) ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు సీహెచ్.రాములు, సుభాని, దశరథరామారావు, అనిల్‌కుమార్, ముత్తయ్య, లింగయ్య, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : దేశ వ్యాప్తంగా చేపట్టిన గ్రామీణ భారత్ బంద్‌ను వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలో నిర్వహించారు. నెమ్మికల్లులో రహదారిపై కొద్దిసేపు రాస్తారోకో చేశారు. పలు గ్రామాల్లో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నసీంపేట పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి, వామపక్ష నాయకులు కంచనపల్లి సైదులు, అవిరె అప్పయ్య, పోరెండ్ల దశరథ, డేగల వెంకటక్రిష్ణ, అబ్బగాని భిక్షం పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మోదీ ప్రభుత్వం రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సూర్యాపేట–గరిడేపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ధనియాకుల శ్రీనివాస్, గుంజా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అర్వపల్లి : భారత్ బంద్‌లో భాగంగా అర్వపల్లిలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, సీపీఎం, ఎంసీపీఐయూలతో పాటు వివిధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో చేస్తున్నవారిని ఎస్ఐ మహేందర్‌నాథ్, ఏఎస్ఐ రాములు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ కార్యదర్శి బొడ్డు శంకర్, సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, ఈదుల వీరపాపయ్య, పోలెబోయిన లింగయ్య, మధూకర్, సోమన్న, శిగ వెంకన్న, కృష్ణ, విజయ్‌కుమార్, శ్రీకాంత్, వీరయ్య, భద్రయ్య, అవిలయ్య, సైదయ్య, వెంకన్న, కొప్పోజు సరోజ, శైలేందర్, రాములు, చంద్రశేఖర్, రాములు, క్రిష్ణయ్య, నాగయ్య, సంపత్, లింగయ్య పాల్గొన్నారు.

తిరుమలగిరి : బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలకు నిరసనగా వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో తిరుమలగిరిలో శుక్రవారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో యాదగిరి, కడెం లింగయ్య, ఉప్పలయ్య, శ్రీకాంత్, సుధాకర్, అశోక్, వెంకన్న, ఎక్బాల్, మల్లయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సూర్యాపేట–దంతాలపల్లి ప్రధాన రహదారిపై ఐఎఫ్‌టీయూ, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తారోకోలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కల్లెపల్లి భాస్కర్, ఐఎఫ్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి, రామనర్సయ్య, భూతం సతీష్, సందీప్, బొబ్బిలి మీనయ్య పాల్గొన్నారు.

నాగారం : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ నిర్వహించారు. నాగారం ఎక్స్‌రోడ్డులో సూర్యాపేట–జనగామ జాతీయ రహదారిపై ధర్నా చేశారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపెట కాశయ్య, సీపీఎం మండల అధ్యక్షుడు కడియం కుమార్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, సీపీఎం, సీఐటీయూ నాయకులు యానాల సుధాకర్ రెడ్డి, అనంతుల మల్లయ్య, సంపేట కిష్టమూర్తి, కడారి సైదులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ర్యాలీ..

ప్రభుత్వం ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

ప్రజా వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

తుంగతుర్తి : కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోత్ రాజారాంనాయక్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తిలోని మెయిన్‌రోడ్‌పై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ప్రజాపంథా నాయకులు బొంకూరి శ్యాంసుందర్, పున్నయ్య, రామస్వామి, పల్లా సుదర్శన్, అంతయ్య, ఎల్లయ్య, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మోదీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం మండలంలో బంద్ నిర్వహించారు. మండల కేంద్రంలోని సూర్యాపేట–దంతాలపల్లి ప్రధాన రహదారిపై సీపీఎం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు దుకాణాలు, పాఠశాలలను మూసివేసి రాస్తారోకో చేశారు. వామపక్ష నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.



ఆత్మకూర్ (ఎస్) : ఏపూరులో ఆటో, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో..



పెన్‌పహాడ్‌లో రాస్తారోకో చేస్తున్న సీఐటీయూ నాయకులు



మద్దిరాలలో సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై..



నాగారం ఎక్స్‌రోడ్డులో సూర్యాపేట-జనగామ జాతీయ రహదారిపై..



నూతనకల్ : ధర్నా నిర్వహిస్తున్న అఖిలపక్షాల నాయకులు



తుంగతుర్తిలో కార్మిక సంఘాల నాయకుల ర్యాలీ

కాంక్రీట్ మిల్లర్ తగిలి వ్యక్తికి తీవ్ర గాయాలు

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని నెమ్మికల్లులో సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తికి కాంక్రీట్ మిల్లర్ తగలడంతో తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెమ్మికల్లు గ్రామానికి చెందిన గుండాల నర్సయ్య శుక్రవారం తన సైకిల్‌పై వ్యవసాయ బావి వద్దకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో దండుమైసమ్మ దేవాలయం సమీపంలో పనిచేస్తున్న కాంక్రీట్ మిల్లర్‌ను డ్రైవర్ శ్రీనివాస్‌రావు అజాగ్రత్తగా నడపడంతో సైకిల్‌పై వెళ్తున్న నర్సయ్యకు తగిలింది. దీంతో అతడి కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నర్సయ్యను కుటుంబ సభ్యులు సూర్యాపేటకు తీసుకెళ్లగా.. వైద్యుల సలహా మేరకు హైదరాబాద్‌కు తరలించారు. నర్సయ్య కుమారుడు అంజిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వై. సైదులుగౌడ్ తెలిపారు.

20న జిల్లా స్థాయి సమావేశం

అర్వపల్లి : తుంగతుర్తిలో ఈ నెల 20న నిర్వహించే టీయూడబ్ల్యూజే–ఐజేయూ జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రెస్‌క్లబ్ ప్రధానకార్యదర్శి శంకరమంచి రవీందర్ శర్మ కోరారు. శుక్రవారం అర్వపల్లిలో జిల్లా సమావేశ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఐజేయూ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌అలీ, జాతీయ కార్యవర్గ సభ్యుడు కొనిజేటి సత్యనారాయణతో పాటు జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చింతలపాటి సుధాకర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

అధిక శబ్దం చేస్తున్న బైక్‌లపై ట్రాఫిక్ పోలీసుల నజర్!



బుల్లెట్ బైక్‌ను పట్టుకొని పరిశీలిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

సూర్యాపేట క్రైం : సూర్యాపేట పట్టణంలో అధిక శబ్దంతో వెళ్తున్న వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించారు. శుక్రవారం కొత్త బస్టాండ్ సమీపంలో అధిక శబ్దం చేస్తూ వెళ్తున్న బుల్లెట్ వాహనాన్ని ఆధీనంలోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.

నూతనకల్ ఎస్ఐగా సైదులు



నూతనకల్ : నూతనకల్ ఎస్ఐగా జూకూరి సైదులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇతను నల్లగొండ స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ నరేష్ సూర్యాపేట ఎస్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

ఎస్ఐకి సన్మానం

తిరుమలగిరి : తిరుమలగిరి నూతన ఎస్ఐ సత్యనారాయణ గౌడ్‌ను శుక్రవారం లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మారెడ్డి, కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్‌కుమార్, మాజీ అధ్యక్షుడు జలగం రామచంద్రన్ గౌడ్, ఐతె శ్రీనివాస్, గణేష్, లక్ష్మణ్, నర్సయ్య పాల్గొన్నారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు



సూర్యాపేటలో సూర్య భగవానుడి విగ్రహ ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు



అర్వపల్లి దేవాలయంలో పూజలు చేస్తున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి తదితరులు

భానుపురి : పట్టణంలోని బొడ్రాయి బజార్‌లో గల వేదాంత భజన మందిరంలో రథసప్తమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో అర్చకులు ధరూరి సింగరాచార్యులు, రాఘవాచార్యులు సూర్యభగవానుడికి పూజలు చేశారు. సూర్యప్రభ వాహనంలో సూర్య భగవానుడిని పట్టణంలోని వీధుల గుండా కోలాటాలు, భజనలతో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాచర్ల వెంకటేశ్వర రావు, కార్యదర్శి నకిరకంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, శీలా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలను సందర్శించిన అదనపు కలెక్టర్

అర్వపల్లి : రథసప్తమి వేడుకలను పురస్కరించుకుని అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం, తిమ్మాపురంలోని సూర్యక్షేత్రాలను శుక్రవారం అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆయా ఆలయాల్లో జరిగిన రథసప్తమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దన్‌స్వామి, అర్వపల్లి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రామరాజు జలేందర్‌రావు, గిర్దావర్ నవీన్, మోరపాక సత్యం, బైరబోయిన మహరాజు, అర్చకులు పాల్గొన్నారు.

నాగారం : రథ సప్తమిని పురస్కరించుకొని ఫణిగిరిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆచార్యులు కూరేశం సంతోష్‌కుమార్, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : రథ సప్తమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీపట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తులు శుక్రవారం పూజలు చేశారు.



ఫణిగిరి సీతారామచంద్రస్వామి ఆలయంలో..



తుంగతుర్తి రామాలయంలో..

అక్రమ అరెస్టులు చేయడం సరికాదు

దురాజ్‌పల్లి : న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్, రాష్ట్ర నాయకుడు గోపన్నలను అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాలు చేసే వారిపై కేసులు పెట్టి, జైల్లో నిర్బంధించడం దుర్మార్గం అని తెలిపారు. కార్యక్రమంలో సయ్యద్, వీరబోయిన రమేష్, సూరం రేణుక, జయమ్మ, ఐఎఫ్‌టీయూ వాజిద్, పద్మ, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్, రాష్ట్ర నాయకుడు గోపన్నలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) జిల్లా కమిటీ సభ్యుడు పేర్ల నాగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వేర్పుల లక్ష్మయ్య, పరశురాం, దుర్గయ్య, మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయ సంకల్పయాత్రను జయప్రదం చేయాలి

అర్వపల్లి : ఈ నెల 21వ తేదీ నుంచి మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టే విజయ సంకల్ప బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వై. దీన్‌దయాళ్ కోరారు. శుక్రవారం అర్వపల్లిలో పార్టీ మండల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, కూర శంకర్, బింగి రమేష్, శతకోటి వెంకన్న పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలో ఈ నెల 21న బీజేపీ ఆధ్వర్యంలో జరిగే విజయ సంకల్ప బస్సు యాత్రను జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, మండల అధ్యక్షుడు మొల్కపురి చిరంజీవి, సైదులు, ఎల్లాచారి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 21న తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మద్ది సంజీవరెడ్డి, బొల్క కుమార్, కట్టపోలోజు వెంకటేశ్వర్లు, దశరథ, పాల్వాయి వెంకటయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

20నుంచి బ్రహ్మోత్సవాలు

అర్వపల్లి : ఈ నెల 20నుంచి అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉత్సవాలు మార్చి 8 వరకు జరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల 2024 క్యాలెండర్‌ను శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో తిరుమలగిరి మండల అధ్యక్షుడు ఎంఏ.హకీం, హెచ్‌ఎం డి.శ్రీనివాస్, వీరన్న, శ్రీనివాస్, వెంకన్న, యాదగిరి పాల్గొన్నారు.

మాదిగల యాత్రను జయప్రదం చేయాలి

నాగారం : మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 21న ప్రారంభమైయ్యే మాదిగల జోడోయాత్రను విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాల ప్రవీణ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతోవ మాట్లాడారు. ఆయనతో పాటు వెంకటేష్, మధు, సురేష్, బాబు ఉన్నారు.

నేడు పీఎం విశ్వకర్మ పథకంపై అవగాహన

నాగారం : పీఎం విశ్వకర్మ యోజనపై శనివారం మండలంలోని పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సభలు నిర్వహించి అవగాహన కల్పించనున్నట్లు ఎంపీడీఓ జి.శోభారాణి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 18 రకాల కుల వృత్తుల వారికి చేయూత అందించేందుకు పీఎం విశ్వకర్మ యోజనను తీసుకొచ్చిందని, అర్హులైన వారు తమ ఆధార్ నంబర్, మొబైల్‌నంబర్, బ్యాంక్ అకౌంట్, రేషన్‌కార్డు, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో మీసేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

కాగ్ నివేదిక ఆధారంగా అరెస్ట్ చేయాలి

ఆత్మకూర్ (ఎస్) : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై కాగ్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, అతడి క్యాబినెట్ మంత్రులందరినీ అరెస్టు చేయాలని తెలంగాణ జన సమితి మండల అధ్యక్షుడు కొల్లు కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. సమావేశంలో రైతు జన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు తండు రాములు గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి జాటోతు శ్రీనునాయక్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్‌గౌడ్, గడ్డం యాకోబు రెడ్డి పాల్గొన్నారు.

ఖాజా నసీరుద్దీన్‌బాబా దర్గా ఉర్సు

అర్వపల్లి : ఉయ్యాలవాడ గ్రామపంచాయతీ పరిధిలోని కుమ్మరిగూడెం గ్రామంలో శుక్రవారం ఖాజా నసీరుద్దీన్‌బాబా దర్గా ఉర్సును వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, శ్రీరాములు, నాగరాజు, వెంకన్న, సత్తయ్య, ముజావర్ మదార్ పాల్గొన్నారు.

మండల యూత్‌కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా సంపత్

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా కోడూరు గ్రామానికి చెందిన నిద్ర సంపత్‌ను నియమిస్తూ టీపీవైసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్, భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ గణేష్‌రెడ్డిలు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా సంపత్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

'తిరుమలగిరి' బడ్జెట్ సమావేశం వాయిదా

- ముందుగా సాధారణ సమావేశాలు ఏర్పాటు చేయాలని పలువురు కౌన్సిలర్ల డిమాండ్
- సమావేశాన్ని బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన



తిరుమలగిరి మున్సిపల్ సమావేశంలో ఆందోళన చేస్తున్న కౌన్సిలర్లు

తిరుమలగిరి : కౌన్సిలర్ల ఆందోళన, సరిపోను కోరం లేని కారణంగా తిరుమలగిరి మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని వాయిదా వేశారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కలెక్టర్ వస్తారని మధ్యాహ్నం వరకు ఎదురు చూసినా రాకపోవడంతో 12.30 గంటలకు సమావేశాన్ని ప్రారంభించారు. అయితే కొంతమంది కౌన్సిలర్లు ఈ బడ్జెట్ సమావేశాలను అడ్డుకున్నారు. ముందుగా సాధారణ సమావేశాలు నిర్వహించకుండా బడ్జెట్ సమావేశాలు ఎలా నిర్వహిస్తారని వారు ఆందోళన చేశారు. మాకు తెలియకుండానే సంతకాలు తీసుకొని సమావేశాన్ని ఎలా ప్రారంభిస్తారని 8వ వార్డు కౌన్సిలర్ చాగంటి అనసూయ, 15వ వార్డు కౌన్సిలర్ గిలకత్తుల ప్రియలత లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మిగతా కౌన్సిలర్లతో కలిసి సమావేశాన్ని బహిష్కరించి, కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.

ముందుగా సాధారణ సమావేశాలు నిర్వహించాలని..

గతేడాది మార్చిలో జరిగిన బడ్జెట్ సమావేశం తరువాత ఇప్పటి వరకు ఎలాంటి సాధారణ సమావేశం నిర్వహించలేదని, మొదటగా సాధారణ సమావేశం పెట్టి అనంతరం బడ్జెట్ సమావేశం నిర్వహించాలని కౌన్సిలర్లు భాస్కర్, హన్మంతు, నరేష్, బత్తుల శ్రీను, కేశిడి సరళ, జితేందర్, అనసూయ, ప్రియలతా రాము గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మున్సిపాలిటీలో పెద్ద మొత్తంలో నిధులు దుర్వినియోగం అయ్యాయని, అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. ఇష్టానుసారంగా డబ్బులు ఖర్చు చేశారని తెలిపారు. రూల్స్‌కు విరుద్ధంగా సిబ్బందిని నియమించారని, వారిని తొలగించి పూర్తి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గతంలో దశాబ్ది ఉత్సవాలప్పుడు తాము పెట్టిన సంతకాలను ఫోర్జరీ చేశారని ఆరోపించారు. అనంతరం సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోయారు.

కోరం లేకపోవడంతో వాయిదా..

బడ్జెట్ సమావేశానికి కోరం సభ్యులు పూర్తిగా లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్ తెలిపారు. ఫిబ్రవరి నెల చివరిలోపు బడ్జెట్ సమావేశం పెట్టాలనే నిబంధన ఉండటంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ వల్ల సాధారణ సమావేశం నిర్వహించలేకపోయామని అన్నారు. అతడిపై విచారణ జరపాలని కలెక్టర్‌కు, జీడీఎంఏకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కౌన్సిలర్లు కోరినట్లుగా త్వరలోనే సాధారణ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, కమిషనర్ రామదుర్గారెడ్డి పాల్గొన్నారు.

సమతా హిందీ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ

సూర్యాపేటటౌన్ : గత సంవత్సరం డిసెంబర్‌లో నిర్వహించిన సమతా హిందీ టాలెంట్ టెస్ట్‌లో పట్టణంలోని త్రివేణి విద్యార్థులు గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్‌ను సాధించినట్లు ప్రిన్సిపల్ పి. హరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పి.మణిచందన్, ఆర్.అన్విత్, ఆర్.అంజలి, వి.నిస్సి ఏంజిల్, కె.క్రిష్ హెరాల్డ్‌లు గోల్డ్ మెడల్ సాధించినట్లు పేర్కొన్నారు. ఆర్.దావన్, బి.ఉదయశ్రీ, కె.మనీష్, కె.పూజశ్రీ, ఆర్.ఉపగ్న ప్రియా, సీహెచ్.అక్షిత, ఎ.ఇందుమతి సిల్వర్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

హక్కులకు ఐక్యపోరాటాలు చేపడదాం

- నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపే దాకా కొట్లాడుదాం
- వామపక్ష పార్టీల నాయకుల పిలుపు
- కొనసాగిన ర్యాలీలు, నిరసనలు



దురాజ్‌పల్లి : సూర్యాపేటలో సమ్మె చేస్తున్న బీఆర్‌టీయూ నాయకులు


దురాజ్‌పల్లి : సూర్యాపేటలో నిరసన తెలుపుతున్న న్యూడెమోక్రసీ నాయకులు

దురాజ్‌పల్లి : కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ పిలు పులో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో వామపక్ష పార్టీలు, అనుబంధ సంఘాలతో పాటు బీఆర్‌ఎస్ కార్మికసంఘం ఆధ్వర్యంలో వేరువేరుగా నిరసనలు తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్, కారింగుల వెంకన్న, కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్ కుమార్ పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయం ధర్మభిక్షం భవన్ వద్ద అఖిల భారత రైతు సంఘం, ఏఐఎస్‌ఎఫ్, ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కంబాల శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, బూర వెంకటేశ్వర్లు, అనంతుల మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో..

చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నుంచి కొత్త బస్టాండ్ మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ కుమార్, గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, సామ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధారాదత్తం

కార్మిక కర్షక సంఘాల సమ్మె సందర్భంగా ఎస్‌కేఎస్, కార్మిక సంఘాల నాయకులు మల్లు నాగార్జున రెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్‌కు ధారాదత్తం చేసిందన్నారు.

సమ్మెకు ఉపాధ్యాయ సంఘాల మద్దతు

సూర్యాపేటటౌన్ : రైతు సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన సార్వత్రిక సమ్మెకు(గ్రామీణ బంద్) ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు సీహెచ్.రాములు, సుభాని, దశరథరామారావు, అనిల్‌కుమార్, ముత్తయ్య, లింగయ్య, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : దేశ వ్యాప్తంగా చేపట్టిన గ్రామీణ భారత్ బంద్‌ను వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలో నిర్వహించారు. నెమ్మికల్లులో రహదారిపై కొద్దిసేపు రాస్తారోకో చేశారు. పలు గ్రామాల్లో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నసీంపేట పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి, వామపక్ష నాయకులు కంచనపల్లి సైదులు, అవిరె అప్పయ్య, పోరెండ్ల దశరథ, డేగల వెంకటక్రిష్ణ, అబ్బగాని భిక్షం పాల్గొన్నారు.



అర్వపల్లిలో రాస్తారోకో..


తిరుమలగిరిలో..


సూర్యాపేటలో ప్రజాపంథా ఆధ్వర్యంలో..

పెన్‌పహాడ్ : మోదీ ప్రభుత్వం రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సూర్యాపేట–గరిడేపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ధనియాకుల శ్రీనివాస్, గుంజా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అర్వపల్లి : భారత్ బంద్‌లో భాగంగా అర్వపల్లిలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, సీపీఎం, ఎంసీపీఐయూలతో పాటు వివిధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో చేస్తున్నవారిని ఎస్ఐ మహేందర్‌నాథ్, ఏఎస్ఐ రాములు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ కార్యదర్శి బొడ్డు శంకర్, సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, ఈదుల వీరపాపయ్య, పోలెబోయిన లింగయ్య, మధూకర్, సోమన్న, శిగ వెంకన్న, కృష్ణ, విజయ్‌కుమార్, శ్రీకాంత్, వీరయ్య, భద్రయ్య, అవిలయ్య, సైదయ్య, వెంకన్న, కొప్పోజు సరోజ, శైలేందర్, రాములు, చంద్రశేఖర్, రాములు, క్రిష్ణయ్య, నాగయ్య, సంపత్, లింగయ్య పాల్గొన్నారు.

తిరుమలగిరి : బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలకు నిరసనగా వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో తిరుమలగిరిలో శుక్రవారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో యాదగిరి, కడెం లింగయ్య, ఉప్పలయ్య, శ్రీకాంత్, సుధాకర్, అశోక్, వెంకన్న, ఎక్బాల్, మల్లయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సూర్యాపేట–దంతాలపల్లి ప్రధాన రహదారిపై ఐఎఫ్‌టీయూ, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తారోకోలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కల్లెపల్లి భాస్కర్, ఐఎఫ్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి, రామనర్సయ్య, భూతం సతీష్, సందీప్, బొబ్బిలి మీనయ్య పాల్గొన్నారు.

నాగారం : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ నిర్వహించారు. నాగారం ఎక్స్‌రోడ్డులో సూర్యాపేట–జనగామ జాతీయ రహదారిపై ధర్నా చేశారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపెట కాశయ్య, సీపీఎం మండల అధ్యక్షుడు కడియం కుమార్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, సీపీఎం, సీఐటీయూ నాయకులు యానాల సుధాకర్ రెడ్డి, అనంతుల మల్లయ్య, సంపేట కిష్టమూర్తి, కడారి సైదులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ర్యాలీ..

ప్రభుత్వం ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

ప్రజా వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

తుంగతుర్తి : కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోత్ రాజారాంనాయక్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తిలోని మెయిన్‌రోడ్‌పై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ప్రజాపంథా నాయకులు బొంకూరి శ్యాంసుందర్, పున్నయ్య, రామస్వామి, పల్లా సుదర్శన్, అంతయ్య, ఎల్లయ్య, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మోదీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం మండలంలో బంద్ నిర్వహించారు. మండల కేంద్రంలోని సూర్యాపేట–దంతాలపల్లి ప్రధాన రహదారిపై సీపీఎం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు దుకాణాలు, పాఠశాలలను మూసివేసి రాస్తారోకో చేశారు. వామపక్ష నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.


ఆత్మకూర్ (ఎస్) : ఏపూరులో ఆటో, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో..


పెన్‌పహాడ్‌లో రాస్తారోకో చేస్తున్న సీఐటీయూ నాయకులు


మద్దిరాలలో సూర్యాపేట–దంతాలపల్లి ప్రధాన రహదారిపై..


నాగారం ఎక్స్‌రోడ్డులో సూర్యాపేట–జనగామ జాతీయ రహదారిపై..


నూతనకల్ : ధర్నా నిర్వహిస్తున్న అఖిలపక్షాల నాయకులు


తుంగతుర్తిలో కార్మిక సంఘాల నాయకుల ర్యాలీ

క్లుప్తంగా

వైష్ణవి కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి


వినతిపత్రం అందిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇటీవల అనుమానాస్పదంగా మృతి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని దగ్గుబాటి వైష్ణవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, వైష్ణవి మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఎస్.వెంకట్రావును వైష్ణవి తల్లిదండ్రులతో కలిసి వినతిపత్రం అందించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో వైష్ణవి తల్లిదండ్రులు దగ్గుబాటి వెంకన్న, భాగ్యమ్మ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలుగూరి గోవిందు, టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి పరశురాములు, నాయకులు సూరయ్య, మామిడి సుందరయ్య ఉన్నారు.

డీఎస్పీని కలిసిన ఉద్యమకారులు


పుష్పగుచ్ఛం ఇస్తున్న ఉద్యమకారులు

భానుపురి : ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సూర్యాపేట డీఎస్పీ రవిని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, చందుపట్ల ఎంపీటీసీ కోడి బంద్లయ్య, తెలంగాణ ఉద్యమకారుడు బాషపంగు సునీల్, కొలికాపంగు వాసు తదితరులు ఉన్నారు.

మార్చి 14 వరకు గడువు

తిరుమలగిరి : శాసన మండలి పట్టభద్రుల ఎన్నికల ఓటరు నమోదుకు మార్చి 14 వరకు గడువు పెంచినట్లు తిరుమలగిరి తహసీల్దార్ రమణారెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కొత్తగా దరఖాస్తులను మార్చి 14 వరకు తీసుకుంటామని, పట్టభద్రులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాఠశాలలో సామూహిక సూర్య నమస్కారం

సూర్యాపేటటౌన్ : రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం అంబేద్కర్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు సామూహిక సూర్య నమస్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉదయశ్రీ, ఉపాధ్యాయుడు నాగవెల్లి ప్రభాకర్, కీసర, హరిత తదితరులు పాల్గొన్నారు.

కాంక్రీట్ మిల్లర్ తగిలి వ్యక్తికి తీవ్ర గాయాలు

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని నెమ్మికల్లులో సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తికి కాంక్రీట్ మిల్లర్ తగలడంతో తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెమ్మికల్లు గ్రామానికి చెందిన గుండాల నర్సయ్య శుక్రవారం తన సైకిల్‌పై వ్యవసాయ బావి వద్దకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో దండుమైసమ్మ దేవాలయం సమీపంలో పనిచేస్తున్న కాంక్రీట్ మిల్లర్‌ను డ్రైవర్ శ్రీనివాస్‌రావు అజాగ్రత్తగా నడపడంతో సైకిల్‌పై వెళ్తున్న నర్సయ్యకు తగిలింది. దీంతో అతడి కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నర్సయ్యను కుటుంబ సభ్యులు సూర్యాపేటకు తీసుకెళ్లగా.. వైద్యుల సలహా మేరకు హైదరాబాద్‌కు తరలించారు. నర్సయ్య కుమారుడు అంజిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వై. సైదులుగౌడ్ తెలిపారు.

20న జిల్లా స్థాయి సమావేశం

అర్వపల్లి : తుంగతుర్తిలో ఈ నెల 20న నిర్వహించే టీయూడబ్ల్యూజే–ఐజేయూ జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రెస్‌క్లబ్ ప్రధానకార్యదర్శి శంకరమంచి రవీందర్ శర్మ కోరారు. శుక్రవారం అర్వపల్లిలో జిల్లా సమావేశ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఐజేయూ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌అలీ, జాతీయ కార్యవర్గ సభ్యుడు కొనిజేటి సత్యనారాయణతో పాటు జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చింతలపాటి సుధాకర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

అధిక శబ్దం చేస్తున్న బైక్‌లపై ట్రాఫిక్ పోలీసుల నజర్!


బుల్లెట్ బైక్‌ను పట్టుకొని పరిశీలిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

సూర్యాపేట క్రైం : సూర్యాపేట పట్టణంలో అధిక శబ్దంతో వెళ్తున్న వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించారు. శుక్రవారం కొత్త బస్టాండ్ సమీపంలో అధిక శబ్దం చేస్తూ వెళ్తున్న బుల్లెట్ వాహనాన్ని ఆధీనంలోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.

నూతనకల్ ఎస్ఐగా సైదులు



నూతనకల్ : నూతనకల్ ఎస్ఐగా జూకూరి సైదులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇతను నల్లగొండ స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ నరేష్ సూర్యాపేట ఎస్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

ఎస్ఐకి సన్మానం

తిరుమలగిరి : తిరుమలగిరి నూతన ఎస్ఐ సత్యనారాయణ గౌడ్‌ను శుక్రవారం లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మండడి పద్మారెడ్డి, కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్‌కుమార్, మాజీ అధ్యక్షుడు జలగం రామచంద్రన్ గౌడ్, ఐతె శ్రీనివాస్, గణేష్, లక్ష్మణ్, నర్సయ్య పాల్గొన్నారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు


సూర్యాపేటలో సూర్య భగవానుడి విగ్రహ ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు


అర్వపల్లి దేవాలయంలో పూజలు చేస్తున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి తదితరులు

భానుపురి : పట్టణంలోని బొడ్రాయి బజార్‌లో గల వేదాంత భజన మందిరంలో రథసప్తమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో అర్చకులు ధరూరి సింగరాచార్యులు, రాఘవాచార్యులు సూర్యభగవానుడికి పూజలు చేశారు. సూర్యప్రభ వాహనంలో సూర్య భగవానుడిని పట్టణంలోని వీధుల గుండా కోలాటాలు, భజనలతో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాచర్ల వెంకటేశ్వర రావు, కార్యదర్శి నకిరకంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, శీలా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలను సందర్శించిన అదనపు కలెక్టర్

అర్వపల్లి : రథసప్తమి వేడుకలను పురస్కరించుకుని అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం, తిమ్మాపురంలోని సూర్యక్షేత్రాలను శుక్రవారం అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆయా ఆలయాల్లో జరిగిన రథసప్తమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దన్‌స్వామి, అర్వపల్లి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రామరాజు జలేందర్‌రావు, గిర్దావర్ నవీన్, మోరపాక సత్యం, బైరబోయిన మహరాజు, అర్చకులు పాల్గొన్నారు.

నాగారం : రథ సప్తమిని పురస్కరించుకొని ఫణిగిరిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆచార్యులు కూరేశం సంతోష్‌కుమార్, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : రథ సప్తమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీపట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తులు శుక్రవారం పూజలు చేశారు.


ఫణిగిరి సీతారామచంద్రస్వామి ఆలయంలో..


తుంగతుర్తి రామాలయంలో..

అక్రమ అరెస్టులు చేయడం సరికాదు

దురాజ్‌పల్లి : న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్, రాష్ట్ర నాయకుడు గోపన్నలను అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాలు చేసే వారిపై కేసులు పెట్టి, జైల్లో నిర్బంధించడం దుర్మార్గం అని తెలిపారు. కార్యక్రమంలో సయ్యద్, వీరబోయిన రమేష్, సూరం రేణుక, జయమ్మ, ఐఎఫ్‌టీయూ వాజీద్, పద్మ, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్, రాష్ట్ర నాయకుడు గోపన్నలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) జిల్లా కమిటీ సభ్యుడు పేర్ల నాగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వేర్పుల లక్ష్మయ్య, పరశురాం, దుర్గయ్య, మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయ సంకల్పయాత్రను జయప్రదం చేయాలి

అర్వపల్లి : ఈ నెల 21వ తేదీ నుంచి మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టే విజయ సంకల్ప బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వై. దీన్‌దయాళ్ కోరారు. శుక్రవారం అర్వపల్లిలో పార్టీ మండల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, కూర శంకర్, బింగి రమేష్, శతకోటి వెంకన్న పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలో ఈ నెల 21న బీజేపీ ఆధ్వర్యంలో జరిగే విజయ సంకల్ప బస్సు యాత్రను జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, మండల అధ్యక్షుడు మొల్కపురి చిరంజీవి, సైదులు, ఎల్లాచారి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 21న తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మద్ది సంజీవరెడ్డి, బొల్క కుమార్, కట్టపోలోజు వెంకటేశ్వర్లు, దశరథ, పాల్వాయి వెంకటయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

20నుంచి బ్రహ్మోత్సవాలు

అర్వపల్లి : ఈ నెల 20నుంచి అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉత్సవాలు మార్చి 8 వరకు జరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల 2024 క్యాలెండర్‌ను శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో తిరుమలగిరి మండల అధ్యక్షుడు ఎంఏ.హకీం, హెచ్ఎం డి.శ్రీనివాస్, వీరన్న, శ్రీనివాస్, వెంకన్న, యాదగిరి పాల్గొన్నారు.

మాదిగల యాత్రను జయప్రదం చేయాలి

నాగారం : మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 21న ప్రారంభమైయ్యే మాదిగల జోడో యాత్రను విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాల ప్రవీణ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతోవ మాట్లాడారు. ఆయనతో పాటు వెంకటేష్, మధు, సురేష్, బాబు ఉన్నారు.

నేడు పీఎం విశ్వకర్మ పథకంపై అవగాహన

నాగారం : పీఎం విశ్వకర్మ యోజనపై శనివారం మండలంలోని పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సభలు నిర్వహించి అవగాహన కల్పించనున్నట్లు ఎంపీడీఓ జి.శోభారాణి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 18 రకాల కుల వృత్తుల వారికి చేయూత అందించేందుకు పీఎం విశ్వకర్మ యోజనను తీసుకొచ్చిందని, అర్హులైన వారు తమ ఆధార్ నంబర్, మొబైల్‌నంబర్, బ్యాంక్ అకౌంట్, రేషన్‌కార్డు, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో మీసేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

కాగ్ నివేదిక ఆధారంగా అరెస్ట్ చేయాలి

ఆత్మకూర్ (ఎస్) : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై కాగ్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, అతడి క్యాబినెట్ మంత్రులందరినీ అరెస్టు చేయాలని తెలంగాణ జన సమితి మండల అధ్యక్షుడు కొల్లు కృష్టారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. సమావేశంలో రైతు జన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు తండు రాములు గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి జాటోతు శ్రీనునాయక్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్‌గౌడ్, గడ్డం యాకోబు రెడ్డి పాల్గొన్నారు.

ఖాజా నసీరుద్దీన్‌బాబా దర్గా ఉర్సు

అర్వపల్లి : ఉయ్యాలవాడ గ్రామపంచాయతీ పరిధిలోని కుమ్మరిగూడెం గ్రామంలో శుక్రవారం ఖాజా నసీరుద్దీన్‌బాబా దర్గా ఉర్సును వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, శ్రీరాములు, నాగరాజు, వెంకన్న, సత్తయ్య, ముజావర్ మదార్ పాల్గొన్నారు.

మండల యూత్‌కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా సంపత్

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా కోడూరు గ్రామానికి చెందిన నిద్ర సంపత్‌ను నియమిస్తూ టీపీవైసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్, భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ గణేష్‌రెడ్డిలు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా సంపత్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

'తిరుమలగిరి' బడ్జెట్ సమావేశం వాయిదా

- ముందుగా సాధారణ సమావేశాలు ఏర్పాటు చేయాలని పలువురు కౌన్సిలర్ల డిమాండ్
- సమావేశాన్ని బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన


తిరుమలగిరి మున్సిపల్ సమావేశంలో ఆందోళన చేస్తున్న కౌన్సిలర్లు

తిరుమలగిరి : కౌన్సిలర్ల ఆందోళన, సరిపోను కోరం లేని కారణంగా తిరుమలగిరి మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని వాయిదా వేశారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కలెక్టర్ వస్తారని మధ్యాహ్నం వరకు ఎదురు చూసినా రాకపోవడంతో 12.30 గంటలకు సమావేశాన్ని ప్రారంభించారు. అయితే కొంతమంది కౌన్సిలర్లు ఈ బడ్జెట్ సమావేశాలను అడ్డుకున్నారు. ముందుగా సాధారణ సమావేశాలు నిర్వహించకుండా బడ్జెట్ సమావేశాలు ఎలా నిర్వహిస్తారని వారు ఆందోళన చేశారు. మాకు తెలియకుండానే సంతకాలు తీసుకొని సమావేశాన్ని ఎలా ప్రారంభిస్తారని 8వ వార్డు కౌన్సిలర్ చాగంటి అనసూయ, 15వ వార్డు కౌన్సిలర్ గిలకత్తుల ప్రియలతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మిగతా కౌన్సిలర్లతో కలిసి సమావేశాన్ని బహిష్కరించి, కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.

ముందుగా సాధారణ సమావేశాలు నిర్వహించాలని..

గతేడాది మార్చిలో జరిగిన బడ్జెట్ సమావేశం తరువాత ఇప్పటి వరకు ఎలాంటి సాధారణ సమావేశం నిర్వహించలేదని, మొదటగా సాధారణ సమావేశం పెట్టి అనంతరం బడ్జెట్ సమావేశం నిర్వహించాలని కౌన్సిలర్లు భాస్కర్, హన్మంతు, నరేష్, బత్తుల శ్రీను, కేశిడి సరళ, జితేందర్, అనసూయ, ప్రియలతా రాము గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మున్సిపాలిటీలో పెద్ద మొత్తంలో నిధులు దుర్వినియోగం అయ్యాయని, అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. ఇష్టానుసారంగా డబ్బులు ఖర్చు చేశారని తెలిపారు. రూల్స్‌కు విరుద్ధంగా సిబ్బందిని నియమించారని, వారిని తొలగించి పూర్తి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గతంలో దశాబ్ది ఉత్సవాలప్పుడు తాము పెట్టిన సంతకాలను ఫోర్జరీ చేశారని ఆరోపించారు. అనంతరం సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోయారు.

కోరం లేకపోవడంతో వాయిదా..

బడ్జెట్ సమావేశానికి కోరం సభ్యులు పూర్తిగా లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్ తెలిపారు. ఫిబ్రవరి నెల చివరిలోపు బడ్జెట్ సమావేశం పెట్టాలనే నిబంధన ఉండటంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ వల్ల సాధారణ సమావేశం నిర్వహించలేకపోయామని అన్నారు. అతడిపై విచారణ జరపాలని కలెక్టర్‌కు, జీడీఎంఏకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కౌన్సిలర్లు కోరినట్లుగా త్వరలోనే సాధారణ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, కమిషనర్ రామదుర్గారెడ్డి పాల్గొన్నారు.

సమతా హిందీ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ


ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : గత సంవత్సరం డిసెంబర్‌లో నిర్వహించిన సమతా హిందీ టాలెంట్ టెస్ట్‌లో పట్టణంలోని త్రివేణి విద్యార్థులు గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్‌ను సాధించినట్లు ప్రిన్సిపల్ పి. హరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పి.మణిచందన్, ఆర్.అన్విత్, ఆర్.అంజలి, వి.నిస్సి ఏంజిల్, కె.క్రిష్ హెరాల్డ్‌లు గోల్డ్ మెడల్ సాధించినట్లు పేర్కొన్నారు. ఆర్.దావన్, బి.ఉదయశ్రీ, కె.మనీష్, కె.పూజశ్రీ, ఆర్.ఉపగ్న ప్రియా, సీహెచ్.అక్షిత, ఎ.ఇందుమతి సిల్వర్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.